జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 3-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 443 పేజీలు: 4 వెల : రూ.7



# అశోక్.. చంద్రమౌళి.. మహా ముదుర్లు!



(మేల్ నర్సు అశోక్, చంద్రమౌళి ఆగడాలపై మరిన్ని వివరాలతో మరో కథనంలో కలుద్దాం)

- ✳ పని చేయడు.. పెత్తనం చెలాయిస్తుంటాడు
- ✳ నర్సింగ్ సూపరింటెండెంట్ పేరు చెప్పుకొని కలెక్షన్లు
- ✳ రిమ్స్ ఉన్నతాధికారుల మాదిరిగా వార్డుల్లో తనిఖీలు
- ✳ రోస్టర్ డ్యూటీ తప్పించినా.. మళ్లీ అదే పని
- ✳ గతంలోనూ మనోడిపై ఫిర్యాదులు
- ✳ అశోక్ అండదండలతో చంద్రమౌళిది ఇదే తంతు
- ✳ అటెండెన్స్ వేసుకుని ఆపై రిమ్స్ నుంచి మాయం
- ✳ అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా విధుల నిర్వహణ

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 2 (వార్త):** రిమ్స్‌లోని మేల్ నర్సుగా పనిచేస్తున్న అశోక్ మహా ముదురు. విధులకు వస్తాడో, ఎప్పుడు వెళతాడో తెలియదు. తనకు నచ్చినట్టుగా పనిచేస్తాడు. నర్సింగ్ సూపరింటెండెంటెంట్‌కు రైట్, లెఫ్ట్‌గా వ్యవహరిస్తుంటాడు. నర్సింగ్ సిబ్బంది ఎవరెవరు, ఎక్కడెక్కడ విధులు వేయాలన్నది మనోడే చూసుకుంటాడు. తన మాట విన్న వారికి ఓ చోట, వినని వారికి మరో చోట విధులకు పంపిస్తుంటాడు. ఎవరైనా ఇదేంటని ప్రశ్నిస్తే నచ్చితే పనిచేయండి.. లేకుంటే సెలవుపై వెళ్లిపోండని హుకుం వేస్తుంటాడని నర్సులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సింగ్ సూపరింటెండెంట్ దృష్టికి కొందరు తీసుకువెళ్లినా ఆమె చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడంతో మనోడి అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని పలువురు నర్సులు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. రిమ్స్ సూపరింటెండెంట్‌గా ఇటీవల విధుల్లో జాయిన్ అయిన డాక్టర్ అమూల్య మనోడిని ఈ రోస్టర్ డ్యూటీ నుంచి పక్కకు తప్పించి ట్రామా వార్డుకు పంపించినట్టు తెలిసింది. అయినప్పటికీ నర్సింగ్ సూపరింటెండెంట్‌తో ఉన్న చనువుతో మనోడు ఇక్కడే విధులు నిర్వహిస్తున్నాడు. నర్సులు ఎక్కడ పనిచేయాలన్న రోస్టర్ వేసిన తర్వాత మనోడు మచ్చుకైనా రిమ్స్‌లో కనిపించడని, ట్రామా కేర్‌లో కాకుండా అడ్మినిస్ట్రేషన్ విభాగం వద్దే ఉంటాడని కొందరు చెబుతున్నారు. ట్రామా వార్డులో ఉండకుండా అన్ని వార్డుల్లో తిరుగుతూ నర్సులు పనిచేస్తున్నారా లేదా అనేది తనిఖీలు చేస్తూ వారికి ఉచిత సలహాలు ఇస్తుంటాడట. ఎవరైనా తన మాట వినకపోతే వారిపై నర్సింగ్ సూపరింటెండెంట్‌కు చాడీలు చెబుతుంటాడు. నర్సులకు సెలవులు కావాలన్నా, డ్యూటీలు మార్చాలన్నా మనోడికి ఎంతోకొంత చెల్లించాల్సి ఉంటుందని పలువురు నర్సింగ్ సిబ్బంది చెబుతున్నారు. అశోక్‌కు వెన్నుదన్నుగా మరో మేల్ స్టాఫ్‌నర్సు చంద్రమౌళి ఉంటాడు. చంద్రమౌళికి అశోక్ మాటే వాదవాక్కు. రెండేళ్లుగా బ్రాంకోస్కోపీ వార్డులోనే విధులు నిర్వహిస్తుంటాడు. ఈ చెస్టు వార్డుకు పెద్దగా ఓపీ లేకపోవడంతో మనోడు కూడా సక్రమంగా రిమ్స్‌కు రాడు. పేషియల్ అటెండెన్స్ వేసుకున్న తర్వాత వీరిద్దరూ రిమ్స్ అంతా కలియదిరుగుతూ ఉంటారు. చంద్రమౌళిపై సైతం అనేక ఫిర్యాదులు ఉన్నాయి. వార్డులో ఉండడని, తోటి సిబ్బందికి ఇబ్బందులు పెడుతుంటాడని, అశోక్ అండదండలతో పేట్రేగిపోతుంటాడని, తోటి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అశోక్‌పై గతంలో కూడా అనేక ఫిర్యాదులు ఉన్నాయి. నర్సింగ్ సూపరింటెండెంట్ పేరు చెప్పుకొని హవా సాగిస్తున్న వారిపై రిమ్స్ సూపరింటెండెంట్ విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని నర్సింగ్ సిబ్బంది కోరుతున్నారు.



## యూరియా కొరతపై
# 9న వైసీపీ ఆందోళనలు

**నరసన్నపేట, సెప్టెంబరు 2 (వార్త):** రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 9న జిల్లాలోని పలాస, టెక్కలి రెవెన్యూ డివిజన్లలో వైసీపీ ఆందోళనలు చేపట్టాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. మబగాం క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన టెక్కలి, పలాస నియోజకవర్గ సమన్వయకర్తలు పేరాడ తిలక్, సీదిరి అప్పలరాజులు, నేతలతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ ఆందోళనల ఉద్దేశమని తెలిపారు. గతంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఎరువులు, విత్తనాలు సహా అన్నీ సులభంగా లభించేవని, కానీ ఇప్పుడు యూరియా సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. రైతులకు యూరియాను అందించకుండా టీడీపీ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఆందోళనల సందర్భంగా రైతుల నుంచి వినతి పత్రాలు స్వీకరించి ఆయా రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలకు అందజేస్తామని తెలిపారు.

# స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో టాప్‌లో నిలవాలి

**శ్రీకాకుళం, సెప్టెంబరు 2 (వార్త):** జిల్లాకు అధిక సంఖ్యలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు వచ్చేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దిన కర్ పుండ్కర్ ఆదేశించారు. అవార్డులు గెలుచుకున్న వారికి రూ.లక్ష రివార్డు, జిల్లా స్థాయి అవార్డులకు రూ.25 వేల వరకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2న జరిగే ఈ కార్యక్రమంలో స్వచ్ఛ మున్సిపాలిటీలు, పంచాయతీలు, పాఠశాలలు, అంగన్వా డీలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రైతుబజార్లు, హాస్టల్స్, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, స్వచ్ఛత వారియర్స్ తదితర విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో 52, జిల్లాస్థాయిలో 1,421 కలిపి మొత్తం 1,473 అవార్డులు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కృత్రిమ కొరత నివారించేందుకు అగ్రికల్చర్, కోఆపరేటివ్, మార్క్‌ఫెడ్, పోలీస్, రెవెన్యూ అధికారులతో జాయింట్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఎమ్మార్పీ కన్నా ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. స్వర్ణాంధ్ర 2047లో 21శాఖలకీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ప్రోగ్రెస్ రిపోర్టులు, 2025-26లో 31శాఖల జిల్లా ఇండికేటర్ల రిపోర్టులు వెంటనే అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అన్నకాంటీన్, మున్సిపల్ సర్వీసులు, మహిళలపై నేరాలు, డ్రగ్స్ నియంత్రణ, పీజీఆర్ఎస్, కోర్టు కేసులు, సీజనల్ వ్యాధులపై సన్నద్ధత, నీటి పరీక్షలు, హాస్టళ్లు, కాలువల శుభ్రత, పంచాయతీల్లో శానిటేషన్, ఎస్‌డబ్ల్యూపీసీ నిర్మాణం, స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ సర్వే, ఎంఎన్ఆర్ఇజిఎస్ పనులు, పశుసంవర్ధక, చేపల పెంప కం, రోడ్ల వెంబడి పొదల తొలగింపు వంటి అంశాలను సమీక్షించారు. సమా వేశంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి

✳ ఈ కేసుల్లో నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచండి ✳ నాన్ బెయిలబుల్ వారెంట్స్ అమలు చేయాలి ✳ ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, సెప్టెంబరు 2(వార్త):** ప్రతి పోలీసు స్టేషన్‌లో నమోదు కాబడి, పెండింగ్లో ఉన్న గంజాయి కేసులు దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలని, గంజాయి కేసులో నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఎస్పీ జిల్లాలో గల డీఎస్పీలు, సిఐ, ఎస్ఐలతో గంజాయి కేసుల దర్యాప్తు, నాన్ బెయిలబుల్ వారెంట్స్, అమలు, పెండింగ్ నకు గల కారణాలపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కేసులలో ఎన్.బి.డబ్ల్యూ వివరాలు ను పోలీస్ స్టేషన్‌ల వారీగా ఆరా తీసి కోర్టు జారీ చేసిన ఎన్.బి. డబ్ల్యూ, పట్ల నిరక్ష్యం వహించకుండా ప్రాధాన్యత క్రమంలో వాటిని అమలు పరచి, వీలైనంత త్వరగా కోర్టులో హాజరుపరచాలన్నారు. గంజాయి కేసులు దర్యాప్తు పెండింగ్‌నకు గల కారణాలు ఆరా తీసి, పాత నేరస్థులను బైండోవర్ చేయాలన్నారు. గంజాయి కేసులో కోర్టు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్స్ అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూమ్ కాన్ఫరెన్స్‌లో డిసిఆర్బి సిఐ శ్రీనివాసరావు, సైబర్ సెల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గోవిందరావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశ్నించేతత్వం అలవర్చండి : డీవీఈవో

**పలాస, సెప్టెంబరు 2(వార్త):** విద్యార్థులు ఆలోచిస్తేనే వారిలో ప్రశ్నించేతత్వం అలవడుతుదని, ఈ దిశగా అధ్యాపకులు చొరవ చూపాలని డీవీఈవో ఆర్.సురేష్ కుమార్ అన్నారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ప్రణాళికాబద్ధంగా శ్రమిస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఇప్పటినుంచే ఉత్తమ ఫలితాల దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయా లన్నారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాపకుల, కళాశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉజ్వల భవితకు ఇంటర్ పునాది కావాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ఉద్యోగులకు ఇచ్చిన హామీలేమయ్యాయి?

**-ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ**

**ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 2(వార్త):** కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసం చేసిందని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ ఆరోపించారు. మంగళవారం ఆయన తురకపేట, లక్ష్మీనర్సుపేట, కొమ్ము వలస, మోదుగువలస, స్కాట్‌పేట, యంబరాం పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన యంబరాం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు బకాయిలు, పీఆర్సీ, ఐఆర్‌పై కేబినెట్‌లో కనీస ప్రస్తావన కూడా చేయకుండా వారి ఆశలపై నీళ్లు చల్లారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్సీ చైర్మన్‌ను నియమించని ప్రభుత్వంగా కూటమి చెత్త రికార్డును మూటగట్టుకుందన్నారు. కూటమి ప్రభుత్వం తెచ్చిన 9 రకాల పాఠశాలల విధానం వికటించిందని ఎద్దేవా చేశారు. కూటమి విధానాలు ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తున్నాయని దుయ్యబట్టారు.



ఇప్పటికైనా కార్పొరేట్ పాఠశాలల తల్లుల ఖాతాలో డబ్బులు వేయడం మానేసి, ఆ మొత్తాన్ని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వెచ్చించాలని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలపై రోడ్‌మ్యాప్ ప్రకటించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి కంకణం కట్టుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మండల నాయకులు పి.రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో రారాజు వైయస్సార్



**పలాస, సెప్టెంబరు 2(వార్త):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. వైయస్ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాశీబుగ్గ సంత మార్కెట్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలాస పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్ (బాబా) అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజశేఖర రెడ్డి పాలన ఓ స్వర్ణ యుగమని కొనియాడారు. వైయస్సార్ ఆశయాలకు అనుగుణంగా వైసీపీ శ్రేణులు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు జుత్తు నీలకంఠం, గొర్లె వేణు, జినగ రామ్‌నరేష్, దువ్వాడ నవీన్ చౌదరి, మరడ భాస్కర రెడ్డి, బద్రి సీతమ్మ యాదవ్, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

## డ్రోన్‌ను సద్వినియోగం చేసుకోండి



**వీరఘట్టం, సెప్టెంబరు 2(వార్త):** డ్రోన్‌ను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సూచించారు. మంగళవారం ఆయన వీరఘట్టంలోని వెలుగు కార్యాలయంలో ఆర్‌కేవీవై పథకం కింద డ్రోన్లను రైతులకు అందజేసి, మాట్లాడారు. వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వీటిని సరఫరా చేశామన్నారు. అధునాతన శాస్త్రీయ సాంకేతికతను అలవర్చుకోవాలని సూచించారు. వీటిని ఎఫ్‌పీవో అధ్యక్షుడు కరణం చిన్నంనాయుడుకు అందజేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కె.రాము, మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు జామి లక్ష్మీనారాయణ, బళ్లా హరిబాబు, తూముల రమేష్, నీటి సంఘం అధ్యక్షుడు చింత ఉమామహేశ్వరరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు గొర్లె గౌరు నాయుడు, వ్యవసాయ శాఖ ఏడీ పి.రత్నకుమారి, వీరఘట్టం వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య, ఏఈవో రాజేష్, డ్రోన్ కమిటీ సభ్యుడు ఖండాపు హరి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.లలితకుమారి తదితరులు పాల్గొన్నారు

## జాబ్ మేళాలో సత్తా చాటిన పలాస ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు



**పలాస, సెప్టెంబరు 2(వార్త):** టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక జాబ్ మేళాలో పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ మేళాకు తమ కళాశాల తరఫున హాజరైన 40 మంది విద్యార్థులూ వివిధ ఉద్యోగాలకు ఎంపిక కావడం గర్వకారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి తెలిపారు. కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ కన్వీనర్ పి.వెంకటరమణ, అధ్యాపకులు శ్రీనివాస్ పట్నాయక్, హేమాచలం, హేమరాజు, గిరిజ తదితర కమిటీ సభ్యులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్

**వీరఘట్టం, సెప్టెంబరు 2(వార్త):** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కొలువై ఉన్న జన హృదయ నేత వైయస్సార్ అని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, సీనియర్ వైకాపా నాయకులు పొట్నూరు లక్ష్మణరావు అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా నవగాం జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, మాట్లాడారు. ప్రజలకు ఎన్నో పథకాలు చేపట్టి అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఏకైక వ్యక్తి వైఎస్సార్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి సతివాడ చిన్నమునాయుడు, వైస్ ప్రెసిడెంట్ పొట్నూరు పరిశినాయుడు, సర్పంచి ప్రతినిధి ఆలజింగి ఏలియా, కృష్ణంనాయుడు తదితరులు పాల్గొన్నారు.





## బాధితుడికి ఆర్థికసాయం

**శ్రీకాకుళం, సెప్టెంబరు 2(వార్త):** చల్లపేట జంక్షన్‌లోని వ్యాపారస్తుడు సాధు సోమేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తూ గాయపడి శ్రీకాకుళంలోని మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. దీంతో వ్యాపారుల అసోసియేషన్ అధ్యక్షుడు దాముజీ ఆధ్వర్యంలో రూ.90000లు ఆయన కుటుంబీకులకు ఆర్థికసాయంగా అందజేశారు.

## సంక్షేమ పథకాలకు కేరాఫ్ వైయస్సార్



**పలాస, సెప్టెంబరు 2(వార్త):** సంక్షేమ పథకాలకు క్యారఫ్ అడ్రస్ వైయస్సార్ అని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కొనియాడారు. మంగళవారం ఆయన పలాసలోని వైయస్సార్ స్క్వేర్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైఎస్ఆర్ పాలన, సంక్షేమ పథకాలు, రైతులపై చూపిన అనురాగాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు హనుమంతు వెంకటరమణ దొర, వైసీపీ నాయకులు, వైయస్సార్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డొంకూరులో ఉచిత వైద్య శిబిరం



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 2(వార్త):** డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా డొంకూరు గ్రామంలో జనసేన నాయకులు మెడికేర్ హాస్పటల్ సౌజన్యంతో వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. గ్రామస్థులకు ఉచితంగా బీపీ, ఈసీసీ పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధనరెడ్డి, మత్స్యకార విభాగ కార్యదర్శి నాగుల హరి బెహారా, మండల అధ్యక్షుడు దుర్గాసి నీలవేణి రెడ్డి, జానకిరామ్, వల్లభాయ్, సంతోష్, తులసి, జనసేన నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 2(వార్త):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆ పార్టీ నేత దాసరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూ టర్ శిక్షణను ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి, పేద విద్యార్థులు ఈ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని, కంప్యూటర్ నైపుణ్యం సంపాదించుకోవాలని కోరారు. అనంతరం గ్రామ దేవత స్వేచ్ఛవతి అమ్మవారి ఆలయంలో పవన్ కళ్యాణ్ గోత్ర నామాలతో అర్చన చేసి పూజలు నిర్వహించారు. కేక్ కటింగ్ జరిపి, జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల్లో రక్తదాన, వైద్య శిబిరాలు, కేక్ కటింగ్ పెద్ద ఎత్తున నిర్వహించి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జరిపారు. కార్యక్రమాల్లో ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి శేఖర్, డైరెక్టర్ దుంగు భాస్కర్, పీఏసీఎస్ డైరెక్టర్లు బాసి భారతి, రాజశేఖర్, మండల అధ్యక్షుడు నీలవేణిరెడ్డి, డొక్కరి శారదా ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ దృష్టికి మందస సాగునీటి సమస్యలు



**మందస, సెప్టెంబరు 2(వార్త):** జిల్లా కలెక్టర్‌కు మందస మండంలోని సాగునీటి సమస్యలను వివరించినట్టు మహేంద్ర రైతు సంఘం అధ్యక్షుడు బెస్త కామేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. కళింగదళ్ రిజర్వాయర్, డబార్సింగి రిజర్వాయర్ మదుములు బాగు చేయాలని, దామోదర సాగరం రిజర్వాయర్ కుడికాలువ పనులు పూర్తి చేయాలని, బెల్లుపటియా గ్రామం వద్ద కూలిపోయిన దోని(బ్రిడ్జి), చికిడిగాం గ్రామం సమీపంలో ఉన్న జంపరగాయిల పనులు పూర్తి చేసి, రైతులను ఆదుకోవాలని విన్నవించామన్నారు. గోపాలసాగరం, సంకుజోడు, జంతిబంద, జన్నాచెరువులను మినీ రిజర్వాయర్లుగా మార్చాలని, ప్రతీ రైతుకు బోరుబావులు మంజూరు చేయాలని కోరామన్నారు.

ఆయన వెంట మామిడి మాధవరావు, దాసరి శ్రీరాములు, వాసు, త్రిలోచన, వీరాస్వామి, ప్రజా సంఘాల నాయకులు కూడా ఉన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బొడ్డకాలిలో జానపద కోలాటం ప్రదర్శన

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 2(వార్త):** సిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా బొడ్డకాలిలో జానపద గురువు ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ వెంకటేశ్వర జానపద కోలాటంను శిష్యులు అద్భుతంగా ప్రదర్శించారు. అనంతరం ధనుంజయ రెడ్డిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కోలాట బృందం ఆర్గనైజేషన్ తిప్పన జలంధర్ రెడ్డి, నూకయ్య, శంకర్, పరశురాం, పీతాంబార్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు పాల్గొన్నారు.





## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 2(వార్త):** జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ , ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆధ్వర్యంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇచ్ఛాపురం బస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ చైర్మన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్ ఉలాల భారతి దివ్య, సల్ల దేవరాజు, కారింగి మోహనరావు, పిలక సంతు, ఆశి పురుషోత్తం, అవినాష్, పరపటి కోటి, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈదుపురం మెయిన్ రోడ్డులో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్య్ర ఓకమంలో హంగర్ బెహరా, జడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీటీసీ దువ్వు వివేకానంద రెడ్డి, మత్స్యకార ప్రెసిడెంట్ రామచంద్ర బెహరా పాల్గొన్నారు.

## జేసీఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ




**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 2(వార్త):**జేసీఐ ఆధ్వర్యంలో ఆదిత్య కాలేజీ ఫైనలియర్ విద్యార్థులకు 'ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్' అనే అంశంపై మంగళవారం జాతీయ ట్రైనర్ శ్రీనివాస్ సోను శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్ర సాద్, అధ్యక్షుడు కాళ్ల జైదేవ్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి శిక్షణను తప్పక వినియోగించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో జోన్ ఆఫీసర్ తంగుడు షణ్ముఖ్, సభ్యుడు సంతోష్ సాహు పాల్గొన్నారు.

## హెచ్ఐవీపై అవగాహన




**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 2(వార్త):** యూత్ క్లబ్ బెజ్జిపురం, ట్రక్కర్ ప్రాజెక్ట్ ఆధ్వ ర్యంలో బెల్లుపడ పి.హెచ్.సిలో ఆశా కార్యకర్తలతో హెచ్ఐవీ వ్యాధులపై మంగళ వారం అవగాహన కల్పించారు. వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎలా రాదు అనే విషయాలను వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రవికుమార్, రాఘవ, ఫార్మసిస్ట్ రఘు, నీలవేణి, వెంకటరమణ పాల్గొన్నారు.

## జాతి గర్వించదగ్గ మహానేత రాజశేఖర్‌రెడ్డి

**మెళియాపుట్టి, సెప్టెంబరు 2(వార్త):** జాతి గర్వించదగ్గ మహానేత వైయస్ రాజ శేఖర్ రెడ్డి అని మండల వైసీపీ నాయకులు అన్నారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి మండల వైసీపీ కన్వీనర్ పోలాకి జైమినిరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఎన్నో బృహత్తర పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. కార్యక్రమంలో పోలాకి జైమినిరావు, పరపటి యోగీశ్వరరావు, కృష్ణారావు, అప్పారావు, రాములు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాతలే నిజమైన హీరోలు

**- ఎమ్మెల్యే గొండు శంకర్**

**- తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా**

**పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు**



**శ్రీకాకుళం, సెప్టెంబరు 2(వార్త):** రక్తదాతలే నిజమైన హీరోలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో జిల్లా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ తరపున మంగళవారం నిర్వహించిన పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొలుత ఆయన పవర్‌స్టార్, మెగా ఫ్యామిలీ అభిమానుల కేరింతల నడుమ కేక్‌ను కట్ చేశారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేసి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పవర్‌స్టార్ ఫ్యాన్స్, మెగా ఫ్యామిలీ అభిమానులు విరివిగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. తైక్వాండో శ్రీను మాట్లా డుతూ మెగా అభిమానులు రక్తదానం చేసేందుకు ఎప్పుడూ ముందుంటారన్నారు. శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ ఆధ్వర్యంలో సిబ్బంది రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణు గోపాలం, సీనియర్ జర్నలిస్ట్ ఎం.సుధీర్‌వర్మ, ఈవెంట్ ఆర్గనైజర్ సాయిబాబా, వైశ్యరాజు మోహన్, నాగరాజు, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా నేతలు గొర్లె కిరణ్‌కుమార్, పి.కిరణ్‌రెడ్డి, పెయ్యల చంటి, కెల్ల గిరి, సంతోష్, విజయ్, అంబేద్కర్, అబ్బాస్, మణి, రామ్‌చరణ్ యువత ప్రతినిధులు మజ్జి గౌతమ్, పంకు మురళి, అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తైక్వాండో నవీన్, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, వరుణ్ తేజ్ ఫ్యాన్స్ అధ్య క్షుడు శీర రాజు తదితరులు పాల్గొన్నారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయం, మొండేటి వీధిలో గల లక్ష్మీగణపతి స్వామి ఆలయంలో పవన్‌కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన జన సైనికులు




**ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 2(వార్త):** ఎల్ఎన్ పేటలో జనసేన నాయకురాలు కొరికాన భవాని ఆధ్వర్యంలో జనసైనికులు మంగళవారం పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దకోటలో దుర్గమ్మతల్లిని దర్శించుకుని, లక్ష్మీ నర్సుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలువురు రోగులకు జన సైనికులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హిరమండలం ఏఎంసీ డైరెక్టర్ పిరియా నాగేష్, మండల ఉపాధ్యక్షులు రామారావు, రాంబాబు, జన సైనికులు రాజేష్, భీమ, యుగేంద్ర, వెంకీ, కృష్ణ, వెంకీ, అప్పన్న దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుండెచప్పుడు వైఎస్ఆర్




**ఎల్ ఎన్ పేట, సెప్టెంబరు 2(వార్త):** పేదల గుండె చప్పుడు దివంగత నేత వైఎస్ అని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఎల్ఎన్ పేట, హిరమండలం మండల కేంద్రాల వద్ద ఆమె వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఆదర్శప్రాయుడుగా వైయస్సార్ నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో హిరమండలం, ఎల్ఎన్ పేట మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల ఢీ. మహిళ మృతి



**సంతబొమ్మాళి, సెప్టెంబరు 2(వార్త):** ద్విచక్ర వాహనాల ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన మేరకు వడ్డివాడ వద్ద రెండు బైకులు ఢీకొనడంతో మురపాల రెయ్యమ్మ (41) మృతి చెందారు. ద్విచక్ర వాహన యజమానులు తంగి రామారావు, నెయ్యల రామకృష్ణకు గాయాలయ్యాయి. బోరు భద్ర నుంచి సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై తంగి రామారావు, రెయ్యమ్మ సంతబొమ్మాళి వైపు వెళ్తున్నారు. ముందుఉన్న వాహనానికి ఢీకొట్టడంతో రెయ్యమ్మ మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంతబొమ్మాళి ఎస్ఐ సింహాచలం మంగళవారం తెలిపారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మందస, సెప్టెంబరు 2(వార్త):** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా సోంపేట మండలం మామిడిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ కంచరాన అనిల్, జిల్లా కార్యదర్శి మజ్జి భాస్కరరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 36 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధనరెడ్డి, మామిడిపల్లి పంచాయతీ జనసేన నాయకులు గోరకల మోహనరావు, రెయ్యి కిరణ్, ఇప్పిలి ప్రదీప్, కూర్మారావు, బచ్చల గిరి, వేణు గోపాలరావు, పలాస నియోజకవర్గం జనసేన నాయకులు, ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

# కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయండి

**- రైతు బజార్ కోసం స్థలము ఏర్పాటు చేయాలి**

**-పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, సెప్టెంబరు 2(వార్త):** కోల్డ్ స్టోరేజ్, రైతు బజార్ కోసం స్థలము ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమి టీలో పలాస ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని రైతులు, వ్యాపారుల ఉపయోగార్ధము ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నక్క శోభిత, పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు వంకల కూర్మారావ్, ఏఎంసీ డైరెక్టర్లు సుధాకర్, ఏఎంసీ సెక్రటరీ ఆదయ్య, ఏఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కార్యాచరణ ప్రణాళికతో ఎయిర్‌పోర్ట్ సాధన

**మందస, సెప్టెంబరు 2(వార్త):** ఎయిర్‌పోర్ట్ సాధనకు కార్యాచరణ ప్రణాళిక అవసరమని పలువురు నాయకులు అన్నారు. ఎయిర్‌పోర్ట్ సాధన సమితి సమావేశం బాలిగాం-హరిపురంలో గల నరేష్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగింది. ఎయిర్‌పోర్ట్ సాధన కోసం ఎలా ముందుకు సాగాలన్న అంశంపై చర్చించారు. సమావేశం ఉద్దాన ప్రాంత రైతులు, ఉద్దాన ప్రజలు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులతో ఎయిర్ పోర్ట్ సాధన కోసం ఏర్పాటైన సభ్యులు చర్చించి, వారి నుంచి సలహాలు తీసుకున్నారు.



# ఉత్సాహంగా ప్రపంచ కొబ్బరి దినోత్సవం



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 2(వార్త):** ప్రపంచ కొబ్బరి దినోత్సవం కవిటి మండల కేంద్రంలో కొబ్బరి రైతులు, చికాఫ్ చైర్మన్ జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ మాట్లాడుతూ. కొబ్బరి రైతులకు పూర్వవైభవం తెచ్చేలా కార్యాచరణ చేపడ దామని పిలుపునిచ్చారు. మొదటిసారిగా శాసనసభ్యునిగా ఉన్న సమయంలో రైతులకు ఉచితంగా దాదాపు మూడు లక్షల కొబ్బరి మొక్కలను, ఉచితంగా ఎరువులు అందించామన్నారు. తిత్లీ తుఫాన్ కొబ్బరి రైతులను ఎన్నో కష్టాలకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొబ్బరి రైతులు నూతన సాంకేతికతను ఒడిసి పట్టుకోవాలని సూచించారు. అనంతరం అశోక్‌ను జోహార్ ఖాన్, కొబ్బరి రైతులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ ఏడీ చిట్టిబాబు, ఉద్యాన శాఖ అధికారిణి మాధవీలత, చికాఫ్ డైరెక్టర్ ఆరంగి శివాజీ, ఉపాధ్యక్షులు గౌండ్యాల భాస్కరరావు, డైరెక్టర్లు మంజు మోహనరావు, సీపాన కృష్ణ, ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, రైతు సంఘాల అధ్యక్షులు, సభ్యులు, కొబ్బరి రైతులు, చికాఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మెళియాపుట్టి, సెప్టెంబరు 2(వార్త):** డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను మెళియాపుట్టిలో ఆ పార్టీ నాయకులు, యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాధాగోవిందస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి, మూడు రోడ్ల కూడలిలో కేక్ కట్ చేసి వీర మహిళలకు, అభిమానులకు, నాయకు లకు పంచిపెట్టారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు, వీర మహిళలు నక్క గోపమ్మ, పల్లా మజ్ను, చీపురుపల్లి సర్పంచ్ యవ్వారి ఈశ్వరరావు, పాతపట్నం ఏఎంసీ డైరెక్టర్ చింతల ప్రశాంత్, మధుసూదనరావు, నల్లకాంతం చిన్నికృష్ణ, దొర విజయ్ కుమార్, బురగాన సత్యనారాయణ, మాణిక్య శ్రీను, అంకడాల వేణుగోపాల్, ప్రగడ మోహన్‌బాబు, పత్రి మణికంఠ, డోలా క్రాంతికుమార్, సోనాపురం జగదీశ్వరరావు, ఈశ్వర్ రెడ్డి, రేఖాన డిల్లేశ్వరరావు, రాణా జనార్దనరావు, కళ్లు వాసుదేవరావు, జప కృష్ణారావు తదితరులున్నారు.

# వైఎస్సార్ పరిపాలన స్వర్ణయుగం



**మందస, సెప్టెంబరు 2(వార్త):** ప్రజానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ పరిపాలన స్వర్ణయుగాన్ని తలపించిందని పలువురు వక్తలు అన్నారు. వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మందస మండలంలో ఆయన విగ్రహాల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ డొక్కరి దానయ్య మాట్లాడుతూ మహానేత ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకి ఎంతో దోహదపడ్డాయన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు పీతాంబరం, నియోజకవర్గ డాక్టర్స్ విభాగం అధ్యక్షుడు మట్ట జయరాం, జిల్లా యువజన ప్రధానకార్యదర్శి మడియా రామకృష్ణ, నియోజకవర్గం యువజన అధ్యక్షుడు దున్న హరికృష్ణ, స్థానిక సర్పంచ్ మామిడి సింహాద్రి, అంబుగాం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తిరునగరి సవరయ్య, మండల కార్యదర్శి బత్తిన వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఉమాగిరిలో జరిగిన కార్యక్రమంలో వైకాపా అధ్యక్షుడు దల్లి జనకిరావు, జిల్లా కార్యదర్శి అగ్గున్న సూర్యారావు, గిన్ని తిరుపతిరెడ్డి, చింతాడ గణపతి, కంచి బెహర, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, సిందిరి జగన్, సాహుకారి మోహనరావు, కొండల ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. భేతాళపురంలో జరిగిన కార్యక్రమంలో డా.వై.ఎస్.ఆర్. ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్, సీనియర్ నాయకుడు, స్థల దాత తాడాల అప్పలస్వామి, పల్లెటి రూపారావు, పుక్కల్ల లోకనాథం, కీలు మోహనరావు, జుత్తు పాపారావు, జుత్తు నారాయణ, బత్తిని హరికృష్ణ, బూత్ కన్వీనర్ గుంటు కపిల్, జుత్తు జగదీశ్, యువజన విభాగం దున్న దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

## సురవరం పాఠశాలను పరిశీలించిన ఎంఈవో



**జలుమూరు, సెప్టెంబరు 2(వార్త):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన బోధన అందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో బమ్మిడి మాధవరావు తెలిపారు. మంగళవారం ఆయన సురవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి బియ్యం తదితర వస్తువులు నిల్వ చేసు కునే దిశగా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జేసీకి ఫిర్యాదుతో కదలివచ్చిన ఎరువులు



**జలుమూరు, సెప్టెంబరు 2(వార్త):** శ్రీముఖలింగంలో ఎరువులు కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని జాయింట్ కలెక్టర్‌కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా, తక్షణమే 300 బస్తాలు ఇండెంట్ పెట్టమని వ్యవసాయ శాఖ జేడీని ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో మంగళవారం 300 బస్తాల ఎరువులు శ్రీముఖలింగం రైతు భరోసా కేంద్రానికి తరలించారు.

ఈ సందర్భంగా జేసీకి రైతు సంఘం నాయకుడు మజ్జాడ రాము, రైతులు గుంటకన్న వీరుడు, సింహాచలం, పైడి రమణ దేశాల రాముడు, యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడుగారి రాజశేఖర్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## కూర్మనాథపురం చెరువులో పడి ఒకరి మృతి



**జలుమూరు, సెప్టెంబరు 2(వార్త):** కూర్మనాథపురంలో చెరువులో పడి ఒకరు మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం మొయ్య దాలి నాయుడు (40) ఈ చెరువుకు వెళ్లి, తిరిగి రాకపోవడంతో భార్య జగదీశ్వరి గాలించారు. చెరువులో జారిపడి మృతి చెందినట్లుగా గుర్తించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అశోక్‌బాబు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నరసన్నపేట ఆసుపత్రికి తరలించారు.

## నలుగురు పేకాటరాయుళ్లు అరెస్టు



**జలుమూరు, సెప్టెంబరు 2(వార్త):** పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేశామని ఎస్సై అశోక్‌బాబు తెలిపారు. సోమవారం రాత్రి చల్లవానిపేట గ్రామం వద్ద ఒక తోటలో పేకాట ఆడుతున్నట్లుగా అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేశామన్నారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5040లు స్వాధీనం చేసుకున్నామన్నారు. సొంత పూచీకత్తుపై వారిని విడిచి పెట్టామన్నారు.

## అధికార లాంఛనాలతో ఏఎస్ఐ అంత్యక్రియలు

**పోలాకి, సెప్టెంబరు 2(వార్త):** పోలాకి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణ ఆకస్మికంగా సోమవారం మృతి చెందిన ఘటన తెలిసిందే. ఆయన స్వగ్రామం నరసన్నపేటలో పోలీస్ అధికార లాంఛనాలతో అంత్యక్రియలను మంగళవారం నిర్వహించారు. పోలాకి ఎస్ఐ జి.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




# ఎల్ఎన్‌పేటను పలాసలో కలపొద్దు

**-మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వినతిపత్రం అందజేసిన వైసీపీ నాయకులు**

**ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 2(వార్త):** ఎల్.ఎన్.పేట మండలాన్ని పలాస జిల్లాలో కలపవద్దని మండల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సంతకాల తో కూడిన వినతి పత్రాన్ని వైఎస్ఆర్సీపీ పార్టీ క్రమశిక్షణ సభ్యులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఎల్ ఎన్ పేట జంక్షన్ లో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలాస వద్దు ...శ్రీకాకుళం ముద్దు... అంటూ నినాదాలు చేశారు. పలాస జిల్లాలో ఎల్.ఎన్.పేట మండలాన్ని చేర్చితే అనేక ఇబ్బందులకు గురవుతామని ఆమెకు వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో ఈ మండలాన్ని కొనసాగించాలని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, తదితరులు ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక








## లక్ష్మీనర్సుపేటలో అన్నదానం

**ఎల్ఎన్‌పేట, సెప్టెంబర్ 2(వార్త):** లక్ష్మీనర్సుపేట గ్రామంలో వెలసి ఉన్న జగన్నాథ స్వామి మందిరం ఆవరణలో వరసిద్ధి వినాయక ఉత్సవాల్లో భాగంగా లయన్ డా. ఎంకే మిశ్రో ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు గణనాథునికి ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జగన్నాథ పత్రి, వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు భవానీ శంకర్ పాణిగ్రాహి, నర్సింహ పాణిగ్రాహి, తిరుపతి పాణిగ్రాహి, భీమ రాజు మహా పాత్రో, ఉపాధ్యాయులు జి.రమణ, రామకృష్ణ, రామారావు, లక్ష్మణరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### శ్రీకాకుళం

## అట్టహాసంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మందస, సెప్టెంబరు 2(వార్త):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మందసలో పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుప్పయి గోపాల్‌తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ పండ, జిల్లా సంయుక్త కార్యదర్శి మజ్జి భాస్కర్, జిల్లా కోఆర్డినేటర్ కంచరాన అనిల్, పలాస మున్సిపాలిటీ నాయకులు అట్టడ వాసుదేవ్, మండల ఉపాధ్యక్షుడు పందిరి నీలయ్య, సవర శివ, మండల కార్యదర్శులు పిన్నింటి వాసుదేవ్, రౌతు చిరంజీవి, బమ్మిడి మహేష్, మండల కమిటీ సభ్యులు, పంచాయతీ ఇంచార్జిలు, బూత్ కమిటీ సభ్యులు, జనసైనికులు పాల్గొన్నారు. బాలిగాం-హరిపురంలో గల నరేష్ ఫంక్షన్ హాల్‌లో కూడా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు.



## పింపిడియాలో భక్తిశ్రద్ధలతో కుంకుమపూజలు



**మందస, సెప్టెంబరు 2(వార్త):** విఘ్నేశ్వర పూజల్లో భాగంగా మందస మండలంలోని సిద్ధిగాం పంచాయతీలో గల పింపిడియా గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గ్రామం మధ్యలో గల మండపంలో విగ్రహాన్ని ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణేశుని నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకుడు వినోద్ కుమార్ పాణిగ్రాహి ఆధ్వర్యంలో భక్తి, శ్రద్ధలతో సుమారు 60మంది మహిళలు పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ఘనంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు కమిటీ నాయకులు చెప్పారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546